సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
శుక్రవారం 12 జూన్ 2026

# లేపాక్షి వైభవం.. కియా ప్రగతిభేష్..!!

**.....లేపాక్షి, కియా మోటార్స్‌ను సందర్శించిన ఐఏఎస్ ట్రైనీలు.**

పుట్టపర్తి జూన్ 11సీమ వార్త






ఐఏఎస్ ట్రైనీ అధికారులు శ్రీ సత్యసాయి జిల్లాలో క్షేత్రస్థాయి పరిశీలన పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా చారిత్రక పుణ్యక్షేత్రమైన లేపాక్షి వీరభద్రస్వామి ఆలయాన్ని మరియు పెనుకొండ పరిధిలోని ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ కియా (ఖౌూ) మోటార్స్ పరిశ్రమను వారు సందర్శించారు. లేపాక్షి ఆలయంలోని అద్భుత శిల్పకళ, వేలాడే స్తంభం విశిష్టతను అధికారులు వారికి వివరించారు. అనంతరం కియా పరిశ్రమలో కార్ల తయారీ ప్రక్రియ, అధునాతన సాంకేతికత మరియు స్థానిక ఉపాధి అవకాశాలను ట్రైనీ ఐఏఎస్ లు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని చారిత్రక వైభవం, పారిశ్రామిక ప్రగతిపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరి కృష్ణ,జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు,పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ ,పెనుకొండ ఎంఆర్ఓ స్వాతి ,లేపాక్షి ఎంఆర్ఓ సౌజన్య లక్ష్మి తధితరులు పాల్గొన్నారు .



# క్రీడ.. లీడర్ షిప్‌కు పునాది!

**......ప్రతిభకు పట్టం, ఏకగ్రీవ క్రీడలకు కిరీటం.**

**....క్రీడాకారులు, ప్రతిభావంతులైన విద్యార్థులకు....మంత్రి సవితమ్మ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం.**

పెనుగొండ జూన్ 11 సీమ వార్త.

పెనుకొండ పట్టణంలోని అఫీషియల్ క్లబ్ ఘనగిరి లలిత కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, అలాగే పెనుకొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రివర్యులు సవితమ్మ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి సవితమ్మ, వారి కృషి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అఫీషియల్ క్లబ్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.






# మా పెదనాన్న కల నెరవేరింది

**... రద్దు చేసిన పట్టాలు కోర్టులో గెలిచి మళ్లీ ఇచ్చాం"**

**....బీడీ కార్మికులకు డబుల్ బోనస్: 2 సెంట్ల స్థలం తో పాటు రూ.2.50 లక్షలు**

**....ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా 100 మందికి ఇంటి పత్రాలు.**






తాడిపత్రి, జూన్ 11 సీమ వార్త:

"మా పెదనాన్న జేసీ దివాకర్ రెడ్డి కల నెరవేరింది. 32 ఏళ్లుగా కాపాడిన స్థలాలు ఇవి. గత ప్రభుత్వం రద్దు చేసిన పట్టాలను కోర్టులో గెలిచి మళ్లీ మీకు అందిస్తున్నాం" అంటూ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. గురువారం తాడిపత్రి మండలం హుస్సేనాపురం గ్రామపంచాయతీ పరిధిలో 100 మంది బీడీ కార్మికులకు ఇంటి పట్టాలు, గృహ నిర్మాణ పత్రాలు పంపిణీ చేశారు.

**1984 నాటి కల... 2026 లో నిజం**

1984లో ఎమ్మెల్యేగా ఉన్న జేసీ దివాకర్ రెడ్డి తాడిపత్రి బీడీ కార్మికుల కోసం హుస్సేనాపురంలో ఇంటి స్థలాలు మంజూరు చేయించారని అస్మిత్ రెడ్డి గుర్తు చేశారు. పట్టణానికి దూరంగా ఉండడంతో నిర్మాణాలు ఆగిపోయినా, ఆ స్థలాలు లబ్ధిదారుల కోసమేనని తమ కుటుంబం 32 ఏళ్లుగా కాపాడుతూ వచ్చిందన్నారు.

**కోర్టులో గెలిచి... పట్టాలు పునరుద్ధరణ**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పట్టాలను రద్దు చేసి ఇతరులకు ఇచ్చే ప్రయత్నం జరిగిందని, ప్రజల హక్కుల కోసం కోర్టులో పిటిషన్ వేసి స్టే ఉత్తర్వులు తెచ్చామని వెల్లడించారు. "ఒక్క పట్టా కూడా రద్దు కాకుండా న్యాయపోరాటం చేశాం. ప్రజల హక్కుల పరిరక్షణే మా ప్రధాన లక్ష్యం" అని స్పష్టం చేశారు.

**డబుల్ బోనస్ పథకం**

అర్హులైన ప్రతి బీడీ కార్మిక కుటుంబానికి 2 సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. దీంతో సొంతింటి కలతో పాటు నిర్మాణ భారం కూడా తగ్గుతుందన్నారు. కాలనీల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల



కల్పనకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. పట్టాలు పొందిన వారంతా వెంటనే ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, హౌసింగ్ సిబ్బంది, హుస్సేనాపురం సర్పంచ్, పంచాయతీ సభ్యులు, టీడీపీ, జనసేన నాయకులు, బీడీ కార్మిక కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో కలెక్టర్.... పార పట్టి మన్ను ఎత్తి..!!

**....గూడెంపల్లి తండా వద్ద ఫీడర్ ఛానల్ పూడికతీత పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**....జలధార-జలాహారతి కింద రూపుదిద్దుకుంటున్న నూసి వంక ఫీడర్ ఛానల్**

**....కూలీలతో మాట్లాడి, పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్**

**....రాగిమాను చెరువు కింద 146 ఎకరాల ఆయకట్టుకు లబ్ధి**



ముదిగుబ్బ, జూన్ 11:సీమ వార్త

ముదిగుబ్బ మండలం గుంజేపల్లి గ్రామ సమీపంలోని రాగిమాను చెరువుకు నీటిని చేరవేసే ఫీడర్ ఛానల్ (నూసి వంక) పూడికతీత పనులను గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.

జలధార-జలాహారతి కార్యక్రమంలో భాగంగా గుడ్డంపల్లి తండా సమీపంలోని శంకర్ నాయక్ పొలం నుండి తిరుపాల్ ల్యాండ్ వరకు చేపట్టిన ఈ పనుల పురోగతిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. - మిగతా 3లో





సీమ వార్త
తెలుగు దినపత్రిక

# రసాయనం నుంచి రక్షణే ....పల్లెలో "ఖేత్" బచావో.

....బూచే పల్లి పొలాల్లో రైతులతో వ్యవసాయ శాఖ అధికారులు.

.... గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అధికారుల బృందం.

.... పాల్గొన్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నారాయణ నాయక్.





గోరంట్ల జూన్ 11 సీమ వార్త.

రైతులు పంట సాగులో అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసమే పల్లెల్లో ఖేత్ బచావో కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నారాయణ నాయక్ తెలిపారు. ఖేత్ బచావో కార్యక్రమాల్లో భాగంగా గురువారం మండలంలోని మల్లాపల్లి పంచాయతీ పరిధిలోని బూచే పల్లి గ్రామ పొలాల్లో రైతులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ నేతృతంలో నిర్వహించిన కార్యక్రమాల్లో జిల్లా అధికారులు కృష్ణయ్య, రామసుబ్బయ్య హాజరయ్యారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని అధికారులు తనిఖీ చేశారు. ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా యూరియా మరియు ఎరువులు విషయాలు చేపట్టాలని, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండలంలోని వానవోలు గ్రామంలో పీఎండీఎస్ పద్ధతిలో పద్ద సాగుచేసిన పొలాలను పరిశీలించారు. ఈ పద్ధతి ద్వారా సాగు చేస్తున్న పంటల వల్ల ప్రతిరోజు రైతులు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా పొలంలో ఇరవై ఒక్క రకాల విత్తనాలు సాగు చేయడం వల్ల ఎంతో ఉపయోగమని తెలిపారు. ప్రతి రైతు తప్పకుండా పంట పొలాన్ని బీడు భూమిగా ఉంచకుండా ఏదో ఒకరకమైన పంటను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పవిత్ర, కౌశిక్, సోమశేఖర్ లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎ డి సి మహమ్మద్ ఎన్. జుబేర్ సూచన

బళ్లారి, జూన్ 11 సీమవార్త:

జిల్లా కేంద్రంలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ ఎన్. జుబేర్ ఆదేశించారు. గురువారం నగరంలోని పాత డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలోని కేశ్వాన్ వీడియో హాల్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన మాట్లాడారు. జూన్ 21న నగరంలోని క్షేత్ర గురుశాంతప్ప ప్రీ-యూనివర్సిటీ కళాశాల మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించాలని నిర్ణయించామని, దీనిని సార్థకంగా జరుపుకునేందుకు అధికారులు అదనపు బాధ్యతలు స్వీకరించి సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి యోగా కార్యక్రమం జరుగుతుందని, యోగాసనాలు వేసేందుకు సూచనలు ఇవ్వబడతాయని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి ఎక్కువ మంది ప్రజలు హాజరుకావచ్చని ఆయన అన్నారు. పతంజలి యోగా కేంద్రం, ఆర్ట్ ఆఫ్ లివింగ్‌తో సహా పలు యోగా కేంద్రాలు సహకరించాలని ఆయన సూచించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు, హాస్టళ్లలోని విద్యార్థులు యోగా కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆయన విద్యాశాఖ అధికారులకు, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులకు సూచించారు. యోగా దినోత్సవ కార్యక్రమానికి వచ్చేవారికి తేలికపాటి అల్పాహారం, నీరు అందించాలి. యోగా కోసం ఆకుపచ్చ చాపలు, ఒక వేదిక, లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేయాలి. ప్రాంగణంలో పూర్తి పరిశుభ్రత పాటించేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

ఆహ్వాన పత్రికలు ముద్రించి, ప్రముఖులను ఆహ్వానించాలి. ఈ కార్యక్రమానికి నైపుణ్యం గల యోగా ఉపాధ్యాయులను నియమించాలి. ఆరోగ్య శాఖ అవసరమైన వైద్య ఏర్పాట్లతో సహా ఇతర ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పార్కింగ్ వ్యవస్థను పర్యవేక్షించడానికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి. కార్యక్రమం మొత్తం క్రమశిక్షణతో జరగాలని, ఎలాంటి లోపాలు జరగకూడదని ఆయన అన్నారు.

ఈసారి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" అనే



నినాదంతో జరుపుకుంటున్నామని జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ ఫణేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 19న యోగా జాతరను నిర్వహిస్తామని ఆయన సమావేశానికి తెలియజేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నందీష్, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చిదానందప్ప, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జలాలప్ప, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు మరియు జిల్లాలోని వివిధ యోగా కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్ ' కార్యం ప్రక్రియలో సక్రమమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి: జిల్లాధికారి నాగేంద్ర ప్రసాద్ కె.

బళ్లారి, జూన్ 11 సీమవార్త:

రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మరియు మ్యాపింగ్ ప్రక్రియలో బళ్లారి జిల్లా ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. లోపాలు లేని ఓటర్ల జాబితాను రూపొందించడంలో ప్రతి ఒక్కరూ నిజాయితీగా పనిచేయాలని, కలిసికట్టుగా కృషి చేయాలని డి సి నాగేంద్ర ప్రసాద్ కె. అన్నారు. కురుగోడు పట్టణంలోని ప్రభుత్వ ప్రథమ శ్రేణి కళాశాల ఆడిటోరియంలో, కురుగోడు తాలూకా యంత్రాంగం ఆధ్వర్యంలో బి ఎల్ ఓ లు (బూత్ స్థాయి అధికారులు), బి ఎల్ ఓ సూపర్‌వైజర్ల కోసం నిర్వహించిన 'సర్' శిక్షణా కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. 'సర్' అనేది ఓటర్ల జాబితాను సరిచేసే (లోపాలు తొలగించే) ప్రక్రియ అని, అర్హులైన వారు జాబితా నుండి తొలగిపోకుండా చూసుకోవడం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కన్నడ భాషలో ఉన్న గణన పత్రాలను ఓటర్ల ఇళ్లకు చేరవేయడానికి బి ఎల్ ఓ లకు ఈనెల 20 నుండి జూలై 30 వరకు గడువు ఇవ్వబడింది. ఈ పత్రాలలో ఓటరు పేరు, ఎపిక్ నంబర్, సంబంధిత వ్యక్తి పేరు మరియు అసెంబ్లీ నియోజకవర్గ వివరాలు ఉంటాయి. బి ఎల్ ఓ లు కనీసం మూడు సార్లు ఇళ్లను సందర్శించి, గణన పత్రాన్ని అందజేయాలి ఆ తర్వాత వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో నిర్ధారించుకుని, ఓటరు సంతకం తీసుకుని తిరిగి తీసుకురావాలి. ఆగస్టు 5 నుండి అక్టోబర్ 3 వరకు నోటీసుల జారీ, హక్కులు మరియు అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ జరుగుతుందని, అక్టోబర్ 7న తుది ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని ఆయన తెలిపారు.



స్మార్ట్‌ఫోన్‌లు వాడని వారి కోసం ప్రత్యేక బి ఎల్ ఓ కేంద్రాలను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమిస్తామని ఆయన చెప్పారు. అలాగే, తరచుగా అడిగే ప్రశ్నలతో కూడిన నమూనా ప్రశ్నల పత్రాన్ని రూపొందించి అందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ బూత్ అధికారులు కీలక స్తంభాల వంటివారని, అర్హులైన ప్రతి ఓటరు పేరును జాబితాలో చేర్చడంలో వారి పాత్ర అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు. ఓటర్ల జాబితాలో కొత్త పేర్ల నమోదు, సవరణలు మరియు బదిలీల కోసం ఫారమ్ 6, 7 మరియు 8లను ఉపయోగించే విధానం, వాటిని ఖచ్చితంగా నిర్వహించడం మరియు దరఖాస్తుల సమర్పణ, పరిశీలన ప్రక్రియ గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో, కాంప్లి అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల రిజిస్ట్రార్ మరియు ఆహార శాఖ డిప్యూటీ డైరెక్టర్ అయిన కె.ఆర్. కూడా పాల్గొన్నారు. దేవరాజ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ ఓటర్, తహశీల్దార్ నరసప్ప, గ్రేడ్-2 తహశీల్దార్ మల్లేశప్ప, డిప్యూటీ తహశీల్దార్ రాజశేఖర్, శిరస్తేదార్ విజయ్ కుమార్, ఆర్ఐలు సురేష్, భద్రి, రిసోర్స్ పర్సన్ గురుబసవరాజ్, జిల్లా ఎన్నికల కార్యాలయ సిబ్బంది, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పరీక్షా ఫలితాల్లో కుట్ర పై విచారణ జరిపించాలని ఏబివిపి ప్రతిఘటన

బళ్లారి, జూన్ 11 సీమవార్త:

విజయనగర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అవినీతిపరులకు నిలయంగా మారింది. పరీక్షా ఫలితాలు వెలువడిన తర్వాత కూడా, పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థుల నుండి డబ్బు వసూలు చేసి వారిని ఉత్తీర్ణులుగా మారుస్తున్నారని ఎబివిపి ఆరోపిస్తూ ప్రతిఘటన చేపట్టింది.

ఈ కుంభకోణంలో రియాజ్, వెంకటేష్ వనదుర్గ, యల్లలింగ, చంద్రమోహన్, ఉమేష్ మరియు ఇతరులు పీజీ లేదా డిగ్రీ విద్యార్థుల మార్కుల కోడింగ్-డీకోడింగ్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారు. చాలా కాలంగా జరుగుతున్న ఈ కుంభకోణం ఇప్పుడు ఆధారాలతో సహా వెలుగులోకి వచ్చింది. వెంకటేష్ వనదుర్గ, రియాజ్ మరియు ఇతరులు ఉత్తీర్ణులైన మరియు విఫలమైన విద్యార్థుల నుండి డబ్బు వసూలు చేస్తున్నారు. అయితే, ఈ కుంభకోణం తెలివైన పేద విద్యార్థులకు అన్యాయం చేస్తోంది. డబ్బుతో డిగ్రీ పొందే పరిస్థితి ఉంటే, రోజంతా కళాశాలకు వచ్చి పాఠాలు విని, పరీక్షలు రాసే విద్యార్థుల పరిస్థితి ఏమిటి? అంతేకాకుండా, విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం అధికారులు ఇప్పటివరకు ఈ వ్యక్తులనే పరీక్షల విధులకు నియమిస్తూ వచ్చారు. కాబట్టి, ఈ అక్రమాల్లో పాల్గొన్న అవినీతిపరులందరినీ తక్షణమే సస్పెండ్ చేసి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజయనగర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఉప-కులపతిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. భరత్, బళ్లారి జిల్లా కో-ఆర్డినేటర్ కె. దిలీప్, విజయనగర జిల్లా కో-ఆర్డినేటర్ ధనుష్ కుమార్, కొప్పళ జిల్లా కో-ఆర్డినేటర్ హమ్మిగేశ మరియు దర్శన్, మారుతి, శ్రీకాంత్, కృష్ణ, శరత్, ఈ.టి. వినాయక్, కిరణ్ ముందర్గి, అనుశ్రీ, మహేష్, సురేష్, రఘు సంతోష్, సప్తగిరి, కార్తిక తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.




## బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన.

గోరంట్ల జూన్ 11 సీమ వార్త.



పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం లోని సమావేశ భవనంలో తాసిల్దార్ మధు నాయక్ నేతృతంలో మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్ల కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెంట్లకు స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ పై ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్ సిబ్బంది పలు పార్టీలకు చెందిన పోలింగ్ బూత్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## వినియోగ దారులకు నబి రసూల్ చేసిన సేవలు చిరస్మరణీయం

.......అనంతలో నబీ రసూల్ పార్థివదేహానికి రాష్ట్ర వినియోగదారుల సంఘాల అధ్యక్షులు జి. సురేష్ కుమార్ నివాళ్లు.

అనంతపురం, జూన్ 11: సీమ వార్త



వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం కృషి చేసిన కమ్మదూర్ షేక్ నబి రసూల్ సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం అనంతపురంలోని షేక్ నబి రసూల్ నివాసంలో ఆయన పార్థివ దేహానికి జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ కళ్యాణదుర్గం కిషోర్ చౌదరి, జిల్లా సభ్యులు శేషాద్రితో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జి. సురేష్ కుమార్ మాట్లాడుతూ, షేక్ నబి రసూల్ వినియోగదారులలో అవగాహన పెంపొందించేందుకు అనేక చైతన్య కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించారని తెలిపారు. ఆయన కృషి ఫలితంగా అనంతపురం జిల్లా వినియోగదారుల సంఘం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నబి రసూల్ సేవలు అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల సంఘాలను మరింత బలోపేతం చేసి, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సమాఖ్య కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. వినియోగదారుల ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయిలో మరింత విస్తరించి, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇట్లు, జి. సురేష్ కుమార్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (జాప్రాజా)।

## వేరుశనగ విత్తనకాయల పంపిణీ లో జనసేన నేత రామ శ్రీనివాస్




టి.సుండుపల్లి జూన్ 11 సీమ వార్త

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నారాయణి రకం వేరుశనగ విత్తనకాయలను పంపిణీ చేశారు. ఖరీఫ్ సాగును దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 75 క్వింటాళ్ల నారాయణి రకం వేరుశనగ విత్తనకాయలను 250 బ్యాగుల రూపంలో పంపిణీ చేశారు. ఒక్కో బ్యాగులో 30 కిలోల విత్తనకాయలు ఉండగా, సుమారు 200 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎ. శ్రీకాంత్ మాట్లాడుతూ, రైతులు ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. జనసేన నేత రామ శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ సకాలంలో విత్తనాలు విత్తి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు.

## కూటమి ప్రభుత్వం వెన్నుపోటుకు రెండేళ్లు కు నిరసనగా నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

మడకశిర జూన్ 11 సీమ వార్త



వెన్నుపోటుకు రెండేళ్లకు నిరసనగా నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగు భారీ ర్యాలీ కార్యక్రమం జయప్రదం చేయాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి।వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ సూచనలతో సత్యసాయి జిల్లాలో ఉన్న ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తల ఆధ్వర్యంలో మనం అందరం శుక్రవారం తేదీ 12 -06 -2026 పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటూ భారీ ప్రదర్శనతో వెళ్లి కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను మోసపూరిత వాగ్దానాల ను నినాదాల తో వెళ్లి ప్రధాన కూడలి నందు చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి బూటక హామీలు ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల పొడుస్తున్న వెన్నుపోట్లు గురించి ప్రజలకు తెలియ చెప్పాల్సినటువంటి సమయం వచ్చింది కావున శ్రీసత్య సాయి జిల్లాలో ఉన్న రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు నియోజకవర్గ మండల ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దళిత ప్రజా ప్రతినిధులు పాల్గొని చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోట్లకు సంబంధించి ప్రజలకు తెలియజేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గిరిజన గురుకులం

టి సుండుపల్లి జూన్ 11సీమ వార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య సమగ్ర వ్యక్తిత్వ వికాసం అత్యంత పోటీ పరీక్షల విజయావకాశాలు కల్పిస్తూ రాష్ట్రంలో ఆదర్శ విద్యాసంస్థగా ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయాలు సంస్థ నిరంతరం ముందంజలో ఉందని సుండుపల్లె గిరిజన గురుకుల బాలుర పాఠశాల కన్వీనర్ మరియు ప్రిన్సిపల్ వెంకటేశ్వర నాయుడు తెలియజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన అభివృద్ధి సంస్థలో భాగంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయ సంస్థ అమరావతి నందు 199 విద్యాసంస్థలు ఉన్నాయనియు, ప్రఖ్యాతమైన విశ్వవిద్యాలయంలో నిర్వహించు పోటీ పరీక్షల కై ప్రత్యేకమైన శిక్షణ, ఆన్లైన్ క్లాసెస్ నిర్వహిస్తున్నారని తెలియజేశారు. 2025 -26 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి ఫలితాలలో 79.68% శాతంతో గరిష్టంగా 591 మార్కులు సాధించగా 11 పాఠశాలలో 100% ఉత్తీర్ సాధించారని అంతేకాకుండా ఇంటర్మీడియట్ నందు 93% ఫలితాలు రాష్ట్ర ఉత్తీర్ణత 80% కంటే ఎక్కువ ఫలితాలు సాధించారని తెలియజేశారు. 2020 26 విద్యా సంవత్సరంలో 146 మంది విద్యార్థులు ఐఐటి జేఏఈ మెయిన్ సాధించగా 30 మంది ఐఐటి జేఈఈ అడ్వాన్స్ కు ఎంపిక అయ్యారని తెలియజేశారు. ఇది గిరిజన విద్యార్థుల ప్రతిభకు గురుకులాల నాణ్యమైన శిక్షణకు నిదర్శనం అని క్రీడారంగంలో గురుకుల విద్యార్థులు సత్తా చాటుతున్నారని అలాగే అరకు కేంద్రంగా ప్రత్యేకంగా కంగా నిర్వహిస్తున్న విద్యార్థులకు ఉదయం మరియు రాత్రి వేళ యందు నిర్వహించు స్టడీ అవర్స్ నందు విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తూ ఉపాధ్యాయులు అందరూ అన్నివేళలా అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం యోగాతో పాటుగా ఆటల యందు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చుటకు వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఉచిత విద్య వసతి పౌష్టికాహారం పరిశుభ్రమైన త్రాగునీరు ఆరోగ్య సంరక్షణ వంటి అన్ని సౌకర్యాలు విద్యార్థులకు




అందించబడుతున్నాయని విద్యార్థులు ఆరోగ్య భద్రత కోసం ఏఎన్ఎంలు హౌస్ మాస్టర్లు వార్డెన్లు నిరంతరం అందుబాటులో ఉంటున్నారని గిరిజన సంక్షేమతో పాటుగా క్రమశిక్షణ క్రీడలు వ్యక్తిత్వ వికాసం మరియు సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ నాణ్యమైన విద్యను అందించటలో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ రాష్టానికే గర్వకారణంగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నల్లమాడ:జూన్11(సీమ వార్త ):

మండల కేంద్రమైన నల్లమాడలోని మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మందిరము భవనంలో గురువారం మండల ఎంపీపీ దుంగావత్ సునీత భాయ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ముందుగా వివిధ శాఖల అధికారులు జెడ్పిటిసి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఆర్ అండ్ బి,రవాణా,ఇరిగేషన్ శాఖ అధికారులు సైతం గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ శశికళ మాట్లాడుతూ... మండలంలోని గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య ఏమైనా ఉంటే నాదృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే చర్య తీసుకొని ప్రస్తుతం ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరిస్తామని,తదుపరి శాశ్వత పరిష్కారం చూపుతామని ఆమె సూచించారు. అలాగే ఎంఈఓ సురేష్ బాబు-2 మాట్లాడుతూ.. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా నోటు పుస్తకాలు,టెక్స్ట్ పుస్తకాలు, వచ్చాయని,వాటిని పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా 40 శాతం సబ్సిడీతో వేరుశనగ కాయలను ఒక్కొక్క రైతుకు 3 బ్యాగులు చొప్పున అందజేస్తామని,కావున వేరుశనగ కాయలు కావలసిన రైతులు తమ రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకొని డబ్బులు చెల్లించి సబ్సిడీ వేరుశనగ కాయలును పొందాలన్నారు. అలాగే సిరికల్చర్ శాఖ అధికారి మహేష్ మాట్లాడుతూ.. సెరికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా ఎస్సీ,ఎస్టీ రైతులు ఎవరైనా మల్బరీ సాగు చేసుకుంటే వారికి 45,000 రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని వీటిని రైతులు సద్వినియోగం




చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దుంగావత్ సునీత భాయ్,జడ్పిటిసి యస్. రామచంద్రారెడ్డి,ఎంపీడీవో అంజినప్ప,గజ్జల శ్రీనివాస్ రెడ్డి,ఏపీవో రఘునాథ్ రెడ్డి, పలు శాఖ అధికారులు, ఎంపీటీసీలు,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్లతో నీటి సరఫరా ఏర్పాటు

మడకశిర జూన్ 11 సీమ వార్త



నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం ఎస్. రాయపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మరకన గుడి కాలనీ, క్యాంబరి కాలనీ, ఎస్సీ కాలనీలలో తీవ్ర నీటి సమస్య ఉన్నందున, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు గురువారం వాటర్ ట్యాంకర్ ద్వారా ఈ కాలనీలకు నీటి సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్. రాయపురం టీడీపీ కన్వీనర్ ఎమ్. నాగేంద్రప్ప, టీడీపీ ప్రధాన కార్యదర్శి సి.కె. రమేశప్ప, సీనియర్ నాయకులు ఈరన్న, యూత్ లీడర్ బి. రమేష్ , శ్రీరామప్ప రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్లతో నీటి సరఫరా ఏర్పాటు



మడకశిర జూన్ 11 సీమ వార్త

నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం ఎస్. రాయపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మరకన గుడి కాలనీ, క్యాంబరి కాలనీ, ఎస్సీ కాలనీలలో తీవ్ర నీటి సమస్య ఉన్నందున, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు గురువారం వాటర్ ట్యాంకర్ ద్వారా ఈ కాలనీలకు నీటి సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్. రాయపురం టీడీపీ కన్వీనర్ ఎమ్. నాగేంద్రప్ప, టీడీపీ ప్రధాన కార్యదర్శి సి.కె. రమేశప్ప, సీనియర్ నాయకులు ఈరన్న, యూత్ లీడర్ బి. రమేష్ , శ్రీరామప్ప రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడా రంగంలో రాణించాలి, ప్రోత్సహిస్తూ వస్తున్న జడ్పిటిసి ఉమేష్

మడకశిర జూన్ 11 సీమ వార్త



యువత క్రీడారంగంలో రాణించాలని నియోజకవర్గం జెడ్పిటిసి ఉమేష్ తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని అగలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రాయలసీమ ఏకైక టీడీపీ జడ్పీటీసీ ఉమేష్ ఇరిగేపల్లి లో జరిగిన అండర్ 16 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ లో గెలుపొందిన ఇరిగేపల్లి గొల్లహట్టి జట్టుకు , ఇరిగేపల్లి జట్టుకు ప్రథమ బహుమానం రూ 5000 రూపాయిలను రన్నర్ ఆఫ్ జట్టుకు రూ 2500 రూపాయి లను బహుమానం ప్రధానం చేసినారు.. పిల్లలకు ప్రోత్సహిస్తూ ఇరిగేపల్లి యువత మంజు చరణ్ మోమెంటోస్, మెకానిక్ రాజు ఆట గాళ్లకు దుస్తులు షర్ట్, మంజు రెండవబహుమతి ఇచ్చి ప్రోత్సహించారు, ఇతర స్నేహితు అంత కలిసి అండర్ 16 క్రికెట్ టోర్నీ నీ విజయవంతం చేశారు. బహుమతి ప్రదానం కార్యక్రమం లో జడ్పీటీసీ ఉమేష్ , జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ శ్రీనివాస్ మూర్తి , మాజీ ఎంపిపి నరసింహప్ప, యూనిట్ కో కన్వీనర్లు శివన్న, ఆయకట్టు చెరువు అధ్యక్షులు మంజన్న, ఇరిగేపల్లి కామరాజు, తెలుగు యువత సతీష్, నింగి తారక్, యువ ఆటగాళ్లు పాల్గొన్నారు..

## బాల్య వివాహం చేస్తే జైలు తప్పదు!

– కడపలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు శ్రీనివాస మూర్తి తీవ్ర హెచ్చరిక



మడకశిర జూన్ 11 సీమ వార్త

కడప జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి బాలల హక్కుల పరిరక్షణ , సంక్షేమ కార్యక్రమాల సమీక్ష సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా. డి. శ్రీనివాస మూర్తి పాల్గొని అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నిషేధించబడిన నేరమని స్పష్టం చేశారు. ఒక బాలిక జీవితాన్ని, విద్యను, ఆరోగ్యాన్ని, కలలను అర్ధాంతరంగా నిలిపివేసే బాల్య వివాహాలను సమాజం పూర్తిగా తిరస్కరించాలని పిలుపునిచ్చారు. పిల్లల భద్రత, విద్య, ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. పాఠశాలలు, హాస్టళ్లు, గ్రామాలు, వార్డులు---ఎక్కడైనా పిల్లల హక్కులకు భంగం కలిగితే వెంటనే స్పందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. "పిల్లలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు... ప్రతి తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, ప్రజాప్రతినిధి, పౌరుడి బాధ్యత కూడా" అని డా. శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు.

## బదిలీ అయిన తహసిల్దార్ లక్ష్మీ నరసింహంకు ఘన సన్మానం

అమరాపురం జూన్ 11 సీమవార్త



అమరాపురం తహసీల్దారుగా దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసిన తహసిల్దార్ లక్ష్మీనరసింహం సేవలు అమోఘమని టిడిపి మండల యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, మహేంద్ర గ్రానైట్స్ యజమాని నాగభూషణ్, నాగరాజ్ తదితరులు గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ లక్ష్మీనరసింహంతో పాటు పదోన్నతి పై అమరాపురం మండలానికి నూతన తహసిల్దార్ గా విచ్చేసిన హనుమంతు ను కూడా గురువారం నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కార్యకర్తల నుండి డబ్బులు వసూలు పై ప్రభుత్వ దిష్టికి తీసుకొని వెళ్తాం..

– టి.ఎన్.టి.యు.సి పార్లమెంట్ అధ్యక్షుడు నాగభూషణం

ధర్మవరం రూరల్ జూన్ 11 సీమవార్త :



రాష్ట్రవ్యాప్తంగా మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చడం జరిగింది అని, మొదటి విడుదల 4685 రెండో విడతగా 340 కేంద్రాలను మార్చడం జరిగింది అని, దీనికి ప్రధాన కారణము శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉమ్మడి సంధ్యారాణి నారా లోకేష్ సూచనల మీదకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి ఆమోదం తెలిపింది అని రాష్ట్రంలో తెలుగు నాడు అంగన్వాడి బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది అని, కొంతమంది రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా చేసింది మేమే అని చెప్పుకుంటూ కొన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు నుండి 5000 నుంచి 11500 వరకు వసూలు చేయడం దారుణమని. ఈ విషయంనురాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లడం జరిగిందని టీఎన్ టియుసి పార్లమెంటు అధ్యక్షులు నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ దీనిపై స్పందించిమాట్లాడుతూ మంత్రులు లోకేష్ బాబు ఉమ్మడి సంధ్యారాణి సంబంధించిన అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కావున ఏ ఒక కార్యకర్త ఎలాంటి డబ్బులు ఇవ్వకూడదు అని, ఎవరైనా సంఘాల పేరుతో బెదిరిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. టిఎన్టియుసికి అనుబంధంగా ఉన్న తెలుగు నాడు అంగన్వాడి యూనియన్ సభ్యులకు తెలియజేయాలని తెలిపారు. కావున ఎటువంటి వసూళ్లకు పాల్పడినా చట్టపరమైన చర్యలు చేపడతామని లేకపోతే ఇంకా ఒక ఎంక్వైరీ కమిషన్ను కూడా వేస్తామని అధికారులను మంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. కావున ఏ ఒక్కరూ ఇలాంటి బెదిరింపులకు భయపడకుండా మా దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. కార్యక్రమంలో టి ఎన్ టి యు సి ధర్మవరం పట్టణ నాయకులు చిల్లా బొట్టుకృష్టప్ప, మరస సాయి, లింగమయ్య, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం చేయుటలో మానవతా విలువలు పెరుగుతాయి

– రక్త బంధం, రజిని ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్.

ధర్మవరం రూరల్ జూన్ 11 సీమవార్త :




అన్నదానం చేయుటలో మానవతా విలువలు పెరుగుతాయని, అన్నదానం పుణ్య కార్యము అని రక్త బంధం, రజిని ట్రస్ట్ అధ్యక్షుడు కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని దాతల సహాయ సహకారములతో నిర్వహిస్తున్నామని వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. నేటి ఈ అన్నదాన కార్యక్రమానికి కీర్తిశేషులు నీలూరి చౌడయ్య వారి రెండవ జ్ఞాపకార్థం ఈ అన్నదాన కార్యక్రమాన్ని వా కుటుంబ సభ్యులు సహకారంతో నిర్వహించామని తెలిపారు. 130 మందికి (387 సారి) ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం ప్రభుత్వ ఆసుపత్రి నందు పంపిణీ చేశామని తెలిపారు. తదుపరి దాతలకు వారి కుటుంబ సభ్యులకు ప్రస్తుత తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం:

– పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ధర్మస్థల గ్రామీణ ప్రాజెక్ట్ అవగాహన కల్పన



**బళ్లారి, జూన్11 సీమవార్త:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ప్రాజెక్ట్ కార్యాలయ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గాంధీనగర్ ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో, జిల్లా ఆసుపత్రి రిసోర్స్ పర్సన్ పుష్పావతి పాల్గొన్నారు. ఆమె పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, వివిధ ప్రాణాంతక వ్యాధులు, పొగాకు వినియోగాన్ని నివారించే మార్గాల గురించి సభ్యులకు వివరించారు. ముఖ్యంగా పిల్లలలో పెరుగుతున్న నికోటిన్ వినియోగం మరియు దాని వల్ల కలిగే క్యాన్సర్ ముప్పు గురించి ఆమె అవగాహన కల్పించారు. కుటుంబంలో లేదా వ్యక్తిగతంగా ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే జిల్లా ఆసుపత్రిని సందర్శించి పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంలో, గాంధీనగర్ జోన్‌లోని దేవీనగర్ పని ప్రాంతంలో కూడా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వనరుల వ్యక్తిగా పాల్గొన్న ప్రవీణ సిస్టర్, పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, ఆరోగ్యంపై దాని ప్రభావం మరియు పొగాకు రహిత సమాజాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకత గురించి సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ప్రాజెక్ట్ సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు; అలాగే పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు వారు ప్రతిజ్ఞ చేశారు.

## నూతన తహశీల్దార్ ను కలిసిన సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సంస్థ సభ్యులు

ధర్మవరం రూరల్ జూన్ 11 సీమవార్త :



నూతనంగా ధర్మవరం తహశీల్దార్ బాధ్యతలు తీసుకున్న ఎస్ దేవరాజు గారిని కలిసి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికి అలాగే సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక తరుపున సమాచార హక్కు చట్టం పుస్తకమును అందించడం జరిగింది. అలాగే ధర్మవరం తహశీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సమాచార హక్కు చట్టం దరఖాస్తులకు సమాచారం అందించాల్సిందిగా కోరుతూ సమాచార హక్కు చట్టానికి సంబంధించిన ఏలాంటి పత్రాలు అయినా తమ (ఒఒఒ.తీఱఖుఝతీవఅవం.ఏశీఎ) వెబ్‌సైట్ నుండి పొందగలరణి తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీ సత్యసాయి జిల్లా కన్వీనర్ ఆయాజ్ గారు మరియూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏటూరి పోతలయ్య, డివిజన్ కమిటీ కార్యదర్శి మహమ్మద్ పీరా, డివిజన్ కమిటీ మహిళా ఇంచార్జి అమ్ము, పట్టణ కమిటీ నుండి ఇమ్రాన్, నరేంద్ర లు పాల్గొనడం జరిగింది.

## హాస్పిటల్ తనిఖీ చేసిన ప్రభుత్వ డాక్టర్

సుండుపల్లె, జూన్ 11 సీమ వార్త



రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని రాయవరం టౌన్ నందు ఉన్న ప్రభాకర క్లినిక్ ను జిల్లా వైద్యాధికారి గారి ఆదేశాల ప్రకారం డాక్టర్ కె. శేఖర్ రెడ్డి తనిఖీ చేసారు. ఆయన మాట్లాడుతూ క్లినిక్ నందు ప్రధమ శికిత్స మాత్రమే చేయాలని, తీవ్ర అనారోగ్యం తో బాధ పడే వాళ్ళను ఉన్నత చికిత్స కొరకు ఉన్నత హాస్పిటల్ కు పంపాలని చెప్పారు. ఏదైనా గ్రామాలలో ఎక్కువ అనారోగ్య సమస్యలు ఉంటే మా దృష్టికి. తీసుకొని రావలనని చెప్పారు ఈ ప్రోగ్రాం నందు ఏం పి హెచ్ ఇ ఒ వీర నారాయణ ఎఎన్ఏం అనిత ఆశా నాగ రాణ పాల్గొన్నారు.

GANAREL

శుక్రవారం 12 జూన్ 2026

సీమ వార్త తెలుగు దినపత్రిక

# ఎరువుల నూతన అమ్మక విధానం పై ఏపీఏఐఎంఎస్ ద్వారానే ఎరువులు పంపిణీ చేయాలి...





**- మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి......**

**నంబులపూలకుంట: జూన్ 11 (సీమవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే రైతులకు ఎరువులు పంపిణీ చేయాలిని మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేసి, ఎరువుల నిల్వలు, విక్రయాల విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా కొత్త విధానంలో పంట సాగు చేసే ప్రతి రైతుకు వారి పంట అవసరాలకు అనుగుణంగా తగిన మోతాదులో ఎరువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఎరువులను పొందగలరని వివరించారు.


కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు ధృవీకరణ పత్రాన్ని పొందాలని, దాని ఆధారంగా వారికి కూడా ఎరువులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. భూ యజమాని ఆధార్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా కూడా ఎరువులు పొందే అవకాశం కల్పించామని చెప్పారు. రైతులు ఎరువుల దుకాణాలకు వచ్చినప్పుడు ఏపీ ఏఐఎంఎస్ యాప్‌లో గత ఖరీఫ్-2025 సీజన్‌లో నమోదు చేసిన పంటల వివరాలు అందుబాటులో ఉంటాయని, అదే పంటను ఈ ఏడాది కూడా సాగు చేయనున్నట్లయితే నేరుగా ఆ పంటకు సంబంధించిన ఎరువులను పొందవచ్చని పేర్కొన్నారు. పంట లేదా సాగు విస్తీర్ణంలో మార్పులు ఉంటే తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి వివరాలను సవరించుకోవాలని సూచించారు. ఎరువుల కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాగు చేసిన ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రైవేటు ఎరువుల దుకాణాలు, రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల డీలర్లు అందరూ తప్పనిసరిగా ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే ఎరువుల అమ్మకాలు నిర్వహించాలని ఆదేశించినట్లు చెప్పారు. ఈ నూతన విధానం రైతులకు మరింత సౌకర్యవంతంగా ఉండటంతో పాటు ఎరువుల పంపిణీలో పారదర్శకతను పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ సాంకేతికత వినియోగంతో ఎరువుల కృత్రిమ కొరత, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలకు అడ్డుకట్ట పడుతుందని తెలిపారు. అదేవిధంగా ఎరువుల వ్యాపారులు తమ వద్ద ఉన్న స్టాక్ వివరాలు ఏపీ ఏఐఎంఎస్, ఐఎఫ్ఎంఎస్ పోర్టల్లలో నమోదైన వివరాలు మరియు భౌతిక నిల్వలు మూడు సమానంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల సందర్భంగా వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎరువుల దుకాణ యజమానులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ లక్ష్మీ నరసింహం సేవలు అమోఘం

**- విచ్చేసిన వక్తలు ప్రసంగం**

**అమరాపురం జూన్ 11 సీమవార్త**

అమరాపురం తహసీల్దారుగా దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసిన తహసిల్దార్ లక్ష్మీనరసింహం సేవలు అమోఘమని విచ్చేసిన వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ లక్ష్మీనరసింహంతో పాటు పదోన్నతి పై అమరాపురం మండలానికి నూతన తహసిల్దార్ గా విచ్చేసిన హనుమంతు ను కూడా గురువారం నాయకులు, ఎంపీడీవో, ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్వోలు, వీఆర్ఏలు,ప్రజలు ఘనంగా శాలువాపూలమాలలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రామారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, మండల సర్వేయర్ పుట్టరాజు,టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, మాజీ సర్పంచ్ శకునప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గా లక్ష్మీనరసింహం ఎన్నో సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేశారని బదిలీపై ఆయన వెళు తుండడం బాధాకరమైన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. అయితే పదోన్నతిపై వచ్చిన తహసిల్దారు హనుమంతు



కూడా మండలంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి సమర్థవంతమైన అధికారి కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సేవలు అందుతాయని ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం బదిలీపై వెళుతున్న తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగాతన వంతు బాధ్యతలను ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్వోలు, వీఆర్ఏలు, విలేజ్ సర్వేయర్లు ప్రతి ఒక్కరి కృషి కారణంగా ప్రజలకు సేవ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు బాబా ఫక్రుద్దీన్, రవికుమార్, మల్లికార్జున, మహేంద్ర, శివన్న,సత్యవ్రత, అమ్మజక్క, రవికుమార్, వెన్నెల, సుజాత, సచివాలయసర్వేయర్లు నాగార్జున, పృథ్వి, నవీన్, నవనీత్, శివశంకర్, గురుమూర్తి, నారాయణస్వామి, పవన్ కుమార్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు“కూటమి ప్రభుత్వం వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మడకశిర జూన్ 11 సీమ వార్త**



వైస్సార్సీపి పార్టీ సమన్వయ కర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ యువజన విభాగ అధ్యక్షులు ఎస్.ఎస్. బాబు తెలియజేశారు .

మాజీ ముఖ్యమంత్రి ,వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో భారీప్రజా గర్జన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది అని నియోజికవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో జూన్ 12 వ తేదీ (శుక్రవారం) రోజున వెన్నుపోటుకు రెండేళ్లు భారీ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని కోరుకొంటూ ఈ కార్యక్రమానికి అన్ని మండలం లోని జడ్పీటీసీ లు,వైస్ ఎంపీపీ , ఎంపీటీసీ లు , మాజీ సర్పంచులు , మాజీ వార్డ్ మెంబర్లు , పంచయితి పార్టీ కన్వీనర్లు , పార్టీ అనుభనాధ విభాగాల అధ్యక్షులు , రాష్ట్ర , జిల్లా , నియోజకవర్గ అనుబంధ విభాగాల సభ్యులు , మండలంలోని వైసీపీ పార్టీ కుటుంబ సభ్యులు , ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## నేడు లేపాక్షి ఆలయ నూతన ధర్మకర్తల కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం

**లేపాక్షి జూన్ 11 సీమ వార్త :**



లేపాక్షిలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి ఆల యానికి సంబం ధించిన నూతన ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉదయం 9 గంటలకు ఆలయ కమిటీ కార్య నిర్వహణ అధికారి ఎం.హెచ్ నరసింహ మూర్తి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాద్ లు తెలిపారు. నూతన కమిటీ చైర్మన్ గా పరిగి వేణుగోపాలరావు, కమిటీ సభ్యులుగా నరసప్ప, వై వి త్రివేణి, బి. యన్. మహేంద్ర నాథ్, కె అంజనప్ప, బెంగళూరు లక్ష్మి దేవమ్మ, రవికుమార్ పుష్పలత ప్రమాణం స్వీకార కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్ర మానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, హిందూ పురం జనసేన ఇంచార్జ్ ఆకుల ఉపేష్, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప, సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, టిడిపి, బిజెపి ,జనసేన తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల నూతన అమ్మక విధానం పై శిక్షణ.

**:-ఏపీ ఎయిమ్స్ ద్వారానే ఎరువుల పంపిణీ.**

**:-ఏడీ క్రిష్ణమీనన్.**

**:-ఏఓ చందన.**

**పెనుకొండ జూన్ 11సీమవార్త.**



ఏపీ ఎయిమ్స్ ద్వారానే యూరియా మరియు డిఏపి ఎరువుల పంపిణీ చేయాలని పెనుకొండ



డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. క్రిష్ణ మీనన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన పెనుకొండ డివిజన్ పరిధిలోని ఆరు మండలాలలో ఉన్న అన్ని ఎరువుల దుకాణాల యజమానులకు మరియు సొసైటీ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా కొత్త విధానంలో మాత్రమే పంట సాగు చేసే ప్రతి రైతుకి వారు పండించిన పంటకు అవసరమయ్యే ఎరువులు మోతాదుపరంగా, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు.రైతులు ఆధార్ ద్వారా ఓటిపి తో ఎరువులను పొందవచ్చునని తెలియజేసినారు. రైతులు ఎరువుల దుకాణం కు వచ్చినప్పుడు వారు ఈ కొత్త యాప్ ద్వారా గత ఖరీఫ్ 2025న సాగు చేసిన పంట వివరాలను బట్టి ఎరువుల దుకాణదారుడు యూరియా మరియు డిఏపి అమ్మకం చేయాలన్నారు. ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనలు చెందవలసిన అవసరం లేదనీ, సాగు చేసిన ప్రతి రైతుకు ఎరువులు అందుతాయని తెలియజేశారు.ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే ప్రతి ప్రైవేటు, రైతు సేవా కేంద్రము సొసైటీ డీలర్లు అమ్మకాలు జరపాలని సూచించారు.ఈ కొత్త విధానం ద్వారా రైతులకు సౌకర్యంగా ఉండేలా వినూత్న సాంకేతికతకు స్వీకారం చుట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎరువుల కృత్రిమ కొరత,బ్లాక్ మార్కెట్ కు ఆస్కారం లేకుండా డిజిటల్ సాంకేతికత తో చెక్ పెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డివిజన్ లోని ఆరు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎరువుల దుకాణదారులు మరియు అన్ని సొసైటీల సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి కెంపేగౌడ విగ్రహా ఉద్ఘాటన మహోత్సవ వేడుకలు

**అమరాపురం జూన్ 11 సీమవార్త**



మండల పరిధిలోని వి .అగ్రహారం గ్రామంలో నేటి నుండి 14వ తేదీ వరకు కెంపేగౌడ విగ్రహ ఉద్ఘాటన మహోత్సవం మరియు కుంచిటీగ వక్కలిగర గడినాడు సమావేశం మరియు గురువందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కార్యకారి సమితి అధ్యక్షులు జి.వి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు పి.ఉమేష్, కోశాధికారి హెచ్ బీర లింగప్ప, కార్యదర్శి ఎస్ జె నటరాజ్, సహకారి దర్శి డి. జగదీష్ మరియు సభ్యులు , సలహా సమితి సభ్యులు, మీ అగ్రహారం కుంచిటీగ, వక్కలిగ సమాజం సభ్యులు తెలిపారు. నేడు సాయంత్రం 4 గంటలకు లక్ష్మి బడన్న స్వామిఉత్సవ మూర్తిని విశేష పూజలు , 13న ఆంజనేయస్వామి, కరియమ్మ దేవి, లక్ష్మి వీరబడన్న స్వామి దేవతలకు విశేష పూజలు, ఉదయం 10 గంటలకు ఆది చించినగిరి మహాసంస్థాన పీఠాధితులు డాక్టర్ నిర్మలానంద స్వామి చేతుల మీదుగా నాడ ప్రభు కెంపెగౌడ విగ్రహ ఉధకాటన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. 14న గ్రామంలోని ప్రధాన దేవతల విగ్రహమూర్తులను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించబడునని వారు పేర్కొన్నారు. 13న జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గంలో పాటు కర్ణాటక ప్రాంతానికి చెందిన అనేకమంది వివిధ పార్టీలకు చెందినముఖ్య నాయకులు, కుంచిటిగా సమాజానికి చెందిన గణ్య వ్యక్తులు వచ్చేస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వ్యవసాయ బోర్లవద్ద స్టార్టర్ కేబుల్ వైర్ చోరీ

**- పోలీసులకు ఫిర్యాదు**





**అమరాపురం జూన్ 11 సీమవార్త**

మండల పరిధిలో కే.శివరం గ్రామానికి చెందిన రైతులు రంగస్వామి జయకుమార్ ల వ్యవసాయ బోర్ వద్ద బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు స్టార్టర్ తో పాటు కేబుల్ వైర్ ను దొంగలించుకుని వెళ్లినట్లు స్థానిక అమరాపురం పోలీస్ స్టేషన్ నందు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయ బోర్ల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళల్లో కేబుల్ వైర్లను స్టార్టర్లను దొంగలించుకుని వెళ్లడం ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఆలదపల్లి గ్రామంలో ప్రజలకు తాగునీరు అందించే రక్షిత మంచినీటి సరఫరా పథకం బోర్ వద్ద ఉన్న కేబుల్ ,స్టార్టర్ ను దొంగలించుకుని వెళ్లిన సంఘటన కూడా చోటుచేసుకుంది. పోలీస్ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి దొంగలించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## పర్యటనలకు స్వేచ్ఛ... సభలకు మాత్రం షరతు

**- కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు ఊరట**

**- 24 గంటల ముందు ఎస్పీ అనుమతి తప్పనిసరి**

**తాడిపత్రి జూన్ 10 సీమ వార్త:**



మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. తాడిపత్రి నియోజకవర్గంలో ఆయన స్వేచ్ఛగా పర్యటించి ప్రజా సంబంధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చింది. ప్రజా ప్రతినిధిగా రాజకీయ కార్యకలాపాలు చేపట్టే హక్కు ఆయనకు ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కొన్ని షరతులు విధించింది. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎలాంటి ఆంక్షలు లేకుండా స్వేచ్ఛగా తిరగవచ్చు. ఆయన పర్యటనల సందర్భంగా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించింది. బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే ముందు 24 గంటల ముందుగా జిల్లా ఎస్పీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ఇటీవల కాలంలో కేతిరెడ్డి పర్యటనలపై ఉన్న ఆంక్షలకు బ్రేక్ పడినట్టైంది. తాడిపత్రి రాజకీయాలు రసవత్తరంగా ఉటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఉత్తర్వులతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కోర్టు విధించిన షరతులను పాటిస్తూనే ప్రజల్లోకి వెళ్తామని వారు ప్రకటించారు.

## ఎస్ఐఆర్ పై బిఎల్వో లకు అవగాహన

**లేపాక్షి జూన్ 11 సీమ వార్త :**



మండలంలోని బూత్ స్థాయి ఎజంట్లు ( బి ఎల్ వో లు) లకు గురువారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ ఈనెల 13, 14 తేదీల్లో స్పెషల్ కాంపెయిన్ దే నిర్వహించడం జరుగుతుందని, 15 నుంచి ఎస్ ఐ ఆర్ పై ఇంటింటి ఓటర్లు సర్వే కార్య క్రమం మీద శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు. 15 వ తేదీ నుండి బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి 2025 ఓటర్ జాబితా లోని ఓటర్లకు రెండు ఫారంలు ఇస్తారు. ఓటర్లు వాటిని 2002 జాబితా తో వారి పేర్లు, వారి తండ్రి/ తల్లీ /తాత /నానమ్మ పేర్లతో మాపింగ్ వివ రాలు నింపి సంతకం చేసి ఒక ఎన్యమరేషన్ ఫారం బి ఎల్ ఓ కు అంద జేస్తారు. ఇంకొకటి వారి వద్దే కలిగి వుంటారు. ప్రతి ఓటర్ తప్పకుండా వారి కలర్ ఫోటో ఎన్యు మారేషన్ ఫారం మీద అతికించి ఇవ్వాలి. 2002 తర్వాత పెళ్ళి చేసుకొని ఈ మండ లంనకు వచ్చిన మహిళలు వారి పుట్టింటి వారి నుండి వారి తండ్రి ఓటర్ ఐడి వివరాలు తెప్పించుకొని బి ఎల్ఓ కు మాపింగ్ నిమిత్తం అందజే యాలి.ఎన్యుమరేషన్ ఫారం నింపి ఇవ్వని ఓటర్ పేరు మసా యిదా ఓటర్ జాబితా ( డ్రాఫ్ట్ ఎలక్ట్రోల్ ) లోనికి రాదు. కావున ఓటర్లు, బూత్ లెవెల్ ఏజెంట్స్ అందరూ బిఎల్వోలు వారికి సహకరించి అర్హత గల వారి పేరు ఓటర్ జాబితా లో ఖచ్చి తంగా కొనసాగే విధంగా చూసుకో వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎలెక్షన్ ఆపరేటర్ అశోక్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్వత అధిరోహకుడు ఈశ్వరకు ఘనంగా సన్మానం

మడకశిర జూన్ 11 సీమ వార్త



పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ , సబ్ ఇన్స్పెక్టర్ లావణ్య ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు పర్వత అధిరోహకుడు ఆర్ ఈశ్వర్ ను ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ను ద్విగ్విజయంగా అధిరోహించినందుకు ఘనంగా సత్కరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర , మాజీ కౌన్సిలర్ నారాయణప్ప , తాలుకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేవీ మారుతి టీ బి శ్రీరాములు పట్టణ కార్య దర్శి, వైజాగ్ రమేష్ , నరసింహులు (జట్కా), టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ , జాన్ మోసెస్ ,బాబు (ఆటో) , నరేష్ , హేమంత్,అంబరీష్, భాస్కర్ పాల్గొనడం జరిగింది.

## ఆయుష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

లేపాక్షి జూన్ 11 సీమ వార్త

:



మండలంలోని పుల మతి గ్రామంలో ప్రాథ మిక పాఠశాల వద్ద ఆయుర్వేద వైద్యాధి కారిణి సాహితి ఆధ్వర్యంలోగురువారం ఉచిత వైద్య శిబిరంనిర్వహించారు. శిబిరంలో కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, చర్మ వ్యాధులు, జీర్ణ సమ స్యలు, మధుమేహం, రక్తపోటు తదితర వ్యాధులతో వచ్చిన రోగులను పరీక్షించి ఉచిత మందులు అందించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఇరగం రెడ్డి, యోగా శిక్షకులు శ్రీనివాసరెడ్డి, కృష్ణవేణి, పాఠశాల హెడ్మాస్టర్, టీచర్లు, గ్రామస్తులు ఆనంద పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో సమస్యలు తీర్చాలని కోరుతూ డిఎంకు వినతి

మడకశిర జూన్ 11 సీమ వార్త



పట్టణంలోని ఆర్టీసీ డిపో సమస్యలపై డిపో మేనేజర్ కి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కమిటీ డిపో మేనేజర్ కు మెమోరాండం సమర్పించారు.

మడకశిర డిపోలో నెలకొన్న అనేక సమస్యలపై ఇటీవల 18 డిమాండ్లతో కూడిన మెమరాండం ను డి ఎం కి సమర్పించి పరిష్కారం కోరినప్పటికీ అధికారుల నుండి ఇంతవరకు ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల 16, 17 తేదీలలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి,గేట్ మీటింగ్ నిర్వహించి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలుపుతూ గురువారం మడకశిర డిపో ఎన్ ఎం యు ఏ నాయకులు కరియప్ప , రామకృష్ణ , నారాయణ , ఇతర సభ్యులు డిపో మేనేజర్ ధర్మకీర్తి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. శ్రీశైలం సర్వీస్కు ఎం టి డబ్ల్యూ యాక్ట్ ప్రకారం మస్టర్ల విషయంలో న్యాయం చేయాలి అని, డిపోలో నిలుపుదల చేసిన చిత్రదుర్గం, బళ్లారి సర్వీస్ లను పునరుద్ధరించాలి, ఇంతకు మునుపు ఇచ్చిన మేమారాండంలోని వివిధ డిమాండ్లను పరిష్కరించాలి అనే ప్రధాన డిమాండ్లతో మెమొరండెం ఇవ్వడం జరిగింది అన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన 8 మంది ట్రైనీ ఐఏఎస్ లు



లేపాక్షి జూన్ 11 సీమ వార్త :

లేపాక్షి గ్రామంలో వెలిసిఉన్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని గురువారం అసిస్టెంట్ అండర్ ట్రైనీస్ 2025 బ్యాచ్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, హరిఓమ్ పాండ్య, క్షితిజ్ ఆదిత్య శర్మ , నమ్రత అగర్వాల్ , ఎ.ఆర్.పవన్ తేజ, ప్రియా, సుయాష్ కుమార్, బి.వెం కటేష్ ,ఆలయాన్ని సందర్శించారు.వీరికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభశీతో స్వాగతం పలికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ దేవాదాయ శాఖ కార్య నిర్వహణా ధికారి ఎంహెచ్ నరసింహమూర్తి, నూతన ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు, సకల ఆలయ మర్యాదలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి తహశీల్దారు సౌజన్య లక్ష్మి, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎన్ ప్రసాద్ లు పాల్గొ న్నారు..

## ఒంటరితనం భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న మహిళ

చెన్నేకొత్తపల్లి జూన్ 11 సీమ వార్త



స్థానిక చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం నందు గల బీసీ కాలనీలో నివాసం ఉంటున్న వడ్డే లక్ష్మీదేవి (62)అనే ఒంటరి మహిళ తను నివాసం ఉంటున్న ఇంటిలోనే చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు ఒంటరితనం భరించలేక ఇలా చేసిందంటూ తన కూతురు మల్లీశ్వరి ఫిర్యాదు చేశారు. చెన్నేకొత్తపల్లి ఎస్సై సత్యనారాయణ దర్యాప్తు చేపట్టారు.

## గోశాలకు ఆవు, దూడ విరాళం.

.... దేవి స్వామికి అందజేసిన.. డివిఆర్ బట్టల దుకాణం యజమానులు.

గోరంట్ల జూన్ 11 సీమ వార్త.



గోరంట్ల పట్టణంలో చెందిన ప్రముఖ బట్టల వ్యాపారులు డివిఆర్ దుకాణం యజమానులు సూర్య ప్రకాష్, సూర్యప్రభ, వినయ్, శ్రావణి లు పట్టణ సమీపంలోని గుమ్మయి గారి పల్లి వద్దగల గోశాలకు పవిత్రమైన ఆవు దూడను అందజేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాకులు ఆలయ చైర్మన్ దేవి స్వామి కీ ఆలయం వద్ద గురువారం ఆవు దూడలను అందజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబీకులను దేవి స్వామి అభినందిస్తూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మావటూరులో వైసీపీ జండా ఆవిష్కరణ.

పెనుకొండ జూన్ 11సీమవార్త.

మండలంలోని మావటూరులో జగనన్న ప్రభుత్వం మాకు కావాలని గ్రామ నడిబొడ్డున గురువారం మాజీ సర్పంచ్ నాగరాజు, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన వైసీపీ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ ఇన్చార్జ్ ఉషశ్రీచరణ్ వైసీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ప్రజలను తీవ్రంగా మోసం చేశారన్నారు.కూటమి ప్రభుత్వం పై తిరుగుబాటు కు వ్యతిరేకంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నెరవేర్చలేని హామీలు ఇచ్చి ప్రజలతో ఓట్లు వేయించు కుని గెలిచి రెండేళ్లు కావస్తున్న ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేశారని మండిపడ్డారు. దిక్కుమాలిన హామీలు ఇచ్చి రాష్ట్ర



ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. నాడు జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు చేసిన మంచి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలును గుర్తు చేసుకుంటూ



మాకు జగనన్న ప్రభుత్వం కావాలని నాంది పలుకుతూ గ్రామ నడిబొడ్డున వైసీపీ జండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమం లో ఉషశ్రీ భర్త చరణ్,కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు, కన్వీనర్ నరసింహులు,పొగాకు రామచంద్ర,నాగలూరు బాబు, అదదాకులపల్లి అంజన్ రెడ్డి ,కురుబవాండ్లపల్లి చెన్నకేశవులు, కొండంపల్లి ప్రసాద్, కంబాలప్ప తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు" రెండేళ్లు" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

– వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి,

తాడిమర్రి జూన్ 11 సీమ వార్త

కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగారాష్ట్ర వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకుమాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మవరంలోనిర్వహించనున్న వెన్నుపోటుకు" రెండేళ్లు" కార్యక్రమానికి తాడిమర్రిమండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎంపీటీసీలు జడ్పీటీసీలు వైఎస్ఆర్సిపిఅభిమానులు పెద్ద ఎత్తునహాజరై విజయవంతం చేయాలని వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రిచంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తాడిమర్రి



చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని విమర్శించారు.గత ఎన్నికల సందర్భంగా కూటమ నాయకులుఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను నమ్మి ఓట్లు వేసిన జనాలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టే వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి కళ్ళు తెరిపించి హామీలను అమలు చేసేలా ఒత్తిడి పెంచుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోరాల్ల భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి వాగ్దానాల ను మరిచి అవి చేశాను ఇవి చేశామని ప్రచారం తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు అయితే చేసింది శూన్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ మల్లప్ప గారి మాధవరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, పూల ఓబయ్య పల్లిఆనంద్ రెడ్డి, నిడిగల్లుమదమంచి మల్లికార్జున నాయుడు, రామకృష్ణారెడ్డి ,బీసీ సెల్ నాయకులు విశ్వనాథ్,కో ఆప్షన్ నెంబర్ బాబా ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# కువైట్ లో ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు...

టి సుండుపల్లి జూన్ 11 సీమ వార్త

కువైట్ మాలియా లో బిబిక్యూ రెస్టారెంట్ నందు సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్ ఎన్ఆర్ఐ టీడీపీ యూత్ కువైట్ అధ్యక్షుడు ఖాన్ భాయ్ అధ్యక్షతన పేద ప్రజల బడుగు బలహీన ముస్లిం మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి బోలా శంకరుడు నటరత్న స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు వారసుడు హిందూపురం శాసన సభ సభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు అభిమానుల టీడీపీ,జనసేన కూటమి నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా ,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి నందమూరి బాలకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు చక్కటి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్నారై టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ మెంబెర్ వెంకట్ కోడూరి ,సుగవాసి సాయికిరణ్, రషీదాబేగం, సుగుణమ్మ ,కువైట్ జనసేన అధ్యక్షులు హరి రాయల్ వారి టీమ్ సభ్యులు ,చిన్న రాజు,ఖదురున్,ప్రసాద్



రాయల్, సిరిశెట్టి మల్లికార్జున్, శ్రీనివాస్, గుగ్గిళ్ల నాగార్జున,అలీ షేక్ ,అజ్మత్ మరియు వారి టీమ్ సభ్యులు,వేణు రాజు , వెంకీ చౌదరి,లక్ష్మి రెడ్డి,సుంకర నరేష్,, మహ బూబ్ భాషా ,సహదేవ, ఆచారి,ఆవుల నాగరాజు, నాగప్రసాద్,మొహమద్ అలీ ,భోడక మల్లికార్జున,కందల నాగరాజు, ముద్దంతి రుమలయ్య ,అన్వర్ భాయ్ తదితరులు పాల్గొని తమ అభిమాన నాయకులు బాలయ్య బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జీనం నరేష్ కు ఆత్మీయుల దీవెనలు.

... పార్టీ కార్యాలయంలో... జిల్లా కార్యదర్శి నరేష్ జన్మదిన వేడుకలు.

... కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి

గోరంట్ల జూన్ 11 సీమ వార్త.



తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి జీనం నరేష్ కు ఆత్మీయ దీవెనలతో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో నరేష్ కు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా కన్వీనర్ చేతుల మీదుగా ఉంటే కట్ చేసి పలువురికి పంచిపెడుతూ నరేష్ ను దీవించారు. ఈ కార్యక్రమాల్లో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, నాగే నాయక్,గిరిధర్ గౌడ్, అజంతుల్లా, చింతా రామచంద్రారెడ్డి, డీలర్ రమేష్, త్యాగ, మల్లేష్ ఎస్వి నారాయణ, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో కలెక్టర్....పార పట్టి మన్ను ఎత్తి..!!

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ఈ పూడికతీత పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మొత్తం 1 కిలోమీటరు పొడవునా సాగుతున్న ఈ ఛానల్ పనుల్లో నేడు 85 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు.తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ గారు పని ప్రదేశంలో కూలీలతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న సదుపాయాలు, ఉపాధి పనుల లభ్యత, రోజువారీ వేతనం తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం పనుల నాణ్యతను, పురోగతిని సమీక్షించిన ఆయన నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ నూసి వంక ఫీడర్ ఛానల్ ద్వారా నీరు ముదిగుబ్బ మండలం గుంజేపల్లి గ్రామం వద్ద ఉన్న రాగిమాను చెరువుకు చేరుకుంటుంది. 29.33 ఎం.సి.ఎఫ్.టి (వీషెట్) సామర్థ్యం కలిగిన ఈ రాగిమాను చెరువు పూర్తిస్థాయిలో నిండితే, దీని కింద ఉన్న దాదాపు 146 ఎకరాల ఆయకట్టు రైతులకు సాగునీరు సమృద్ధిగా అందుతుందని, తద్వారా ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ గారు వివరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో తహశీల్దార్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో హాజివలి స్థానిక రెవెన్యూ అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీ లో....రైతులకు ఇబ్బందులు రానీకండి...!!

.....ముదిగుబ్బలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్లి

.....ఆన్లైన్ ఎరువుల పంపిణీ విధానం పరిశీలన

....రైతులకు అనవసర ఖర్చులు తగ్గుతాయని వెల్లడి

**ముదిగుబ్బ, జూన్ 11:సీమ వార్త**



ముదిగుబ్బలోని 'రైతు సేవా ఆగ్రో కెమికల్స్' ఎరువుల దుకాణాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆన్లైన్ ఎరువుల పంపిణీ విధానాన్ని 2.0 యాప్) ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు.ఈ యాప్ ద్వారా ఈ-పంట ఆధారంగా రైతు సాగు చేసిన పంటను బట్టి సిఫారసు చేసిన యూరియా, డీఏపీలను మాత్రమే డీలర్లు పంపిణీ చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. దీనివల్ల రైతులకు ఎరువులపై పెట్టే అనవసర ఖర్చులు తగ్గుతాయన్నారు.నూతన ఆన్లైన్ ఎరువుల పంపిణీ విధానంపై రైతుల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి.

ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలి.ఆన్లైన్ విధానంలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో కదిరి ఏడీఏ సనావుల్లా, తహసీల్దార్ మహేశ్వర రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, ఏఈఓ లక్ష్మీ నారాయణప్ప, ఎంపీఈఓ నాగరాజు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.